Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# న్యాయం చేస్తా.. నేనున్నా..!



- ప్రజాదర్బారులో ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి భరోసా
- 55 నిమిషాలకు పైగా అక్కడే ఉన్న ముఖ్యమంత్రి
- తర్వాత సీతక్కకు వినతులు సమర్పించిన ప్రజలు
- దరఖాస్తులతో పెద్ద ఎత్తున పోటెత్తిన ప్రజానీకం
- దరఖాస్తుదారుల్లో అత్యధికులు 'ధరణి' బాధితులే!
- పింఛన్లు, ఇళ్లు తదితర అంశాలపై వినతుల వెల్లువ
- మధ్యాహ్నం 3.30 దాకా.. 2 వేల వినతుల స్వీకరణ
- కార్యక్రమ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

**యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్:** తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు శనివారం! ఈ సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండింటికి శ్రీకారం చుట్టనున్నారు. అవే.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంబీ ఆరోగ్యశ్రీ పథకంలో ప్రస్తుతం రూ.5 లక్షలు ఉన్న బీమా పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వీటిని ప్రారంభించనున్నారు!!

"ఆడపిల్లలను లక్ష్మీదేవిలా పూజిస్తాం. ఇలా కాళ్లు మొక్కడం తగదమ్మా.."

..సాయం కోసం వచ్చిన అంధురాలు కాళ్లకు నమస్కారం చేయబోతుంటే ఆపి సీఎం రేవంత్ అన్న మాటలివి!!

"న్యాయం చేస్తా.. పెద్దమ్మా. నేనున్నా..! అధైర్యపడకు."

..పింఛను రావట్లేదంటూ ప్రజాదర్బారులో వృద్ధురాలి వినతికి రేవంత్ హామీ ఇది!

ప్రజల డబ్బుతో నిర్మితమైనా ప్రజలకు ప్రవేశం లేని ప్రగతి భవన్.. కొత్త ప్రభుత్వంలో 'జ్యోతిరావ్ పూలే ప్రజాభవన్'గా మారాక అక్కడ కనిపించిన దృశ్యాలివి. తాము అధికారంలోకి వస్తే.. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి స్వేచ్ఛనిస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన రేవంత్‌రెడ్డి.. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజే ఆ హామీని నిలబెట్టుకుంటూ ప్రజాదర్బార్ నిర్వహించారు. తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడానికి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజానీకం శుక్రవారం ఉదయమే

మిగతా 3లో

# కేసీఆర్‌కు శస్త్ర చికిత్స విజయవంతం



**యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు శుక్రవారం ఎడమతుంటి మార్పిడి (హిప్ రీప్లేస్‌మెంట్) శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తయిందని యశోదా హాస్పిటల్ వైద్యులు తెలిపారు. శస్త్రచికిత్స చేసిన తర్వాత కేసీఆర్‌ను రూమ్‌కి షిఫ్ట్ చేసినట్లు వైద్యులు తెలిపారు. శస్త్రచికిత్స తర్వాత ఆయన కోలుకునేందుకు కనీసం ఎనిమిది వారాల సమయం పడుతుందని వెల్లడించారు. శనివారం ఉదయం మరోసారి పరీక్షించి ఫిజియో థెరపీ, పౌష్టికాహారంపై సూచనలు చేస్తామని తెలిపారు. సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్లు, అనెస్థీషియన్లతో కూడిన టీం ఆయనకు విజయవంతంగా శస్త్ర చికిత్స చేశారు.

గురువారం రాత్రి ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌజ్‌లో కాలుజారి పడిపోయిన కేసీఆర్‌ని ఆయన కుటుంబ సభ్యులు సోమాజిగూడలోని యశోద దవాఖానకు తరలించిన సంగతి తెలిసిందే. డాక్టర్ ఎంవీ రావు ఆధ్వర్యంలోని వివిధ

మిగతా 7లో

# నేటి నుంచే మహిళలకు ఉచిత ప్రయాణం



- బస్సెక్కి వెళ్లొచ్చు ఫ్రీగా
- మధ్యాహ్నం 2 గంటల నుంచి అమల్లోకి
- అసెంబ్లీ ప్రాంగణంలో 1.30 గంటలకు
- ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో వర్తింపు
- సిటీలో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో ఉచితం
- రాష్ట్రవ్యాప్తంగా 7292 బస్సుల్లో వినియోగం
- ఏదైనా గుర్తింపు కార్డు చూపించడం తప్పనిసరి
- మహిళలకు జీరో టికెట్ ఇస్తాం: ఎండీ సజ్జనార్
- ఆర్టీసీకి రోజుకు 7 కోట్లు తగ్గనున్న ఆదాయం!

**యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్:** కొత్తగా కొలువుదిరిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆరు గ్యారంటీల్లో ఒకటైన 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం' పథకాన్ని శనివారం ప్రారంభించనుంది. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. మొదటగా మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్‌తోపాటు మహిళా అధికారులు, ఉద్యోగులు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి ఈ పథకం అమల్లోకి రానుంది. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడానికి అనుమతిస్తారు. హైదరాబాద్ సిటీలో.. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెసలలోనూ ఉచిత ప్రయాణం పథకం వర్తిస్తుంది. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్‌లు ఈ పథకాన్ని వినియోగించుకునేందుకు అర్హులని టీఎసఆర్టీసీ అధికారులు

మిగతా 4లో

# టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ఎలా?

- రేవంత్ సర్కారు మల్లగుల్లాలు
- భారీ సంఖ్యలో పోస్టుల భర్తీకి సన్నద్ధం
- ప్రస్తుత కమిషన్‌తో పరీక్షలకు విముఖం
- పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దుతో అప్రతిష్ఠపాలు
- ప్రజలకిచ్చిన హామీని గుర్తుచేస్తూ రాజీమార్గం
- చైర్మన్, సభ్యులకు నచ్చజెప్పి పంపే అవకాశం
- ఆ తర్వాతే పోస్టుల భర్తీకి యోచన

**యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్:** వరుస లీకేజీలతో, పరీక్షల వాయిదాలతో అప్రతిష్ఠ పాలైన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)ను పునర్వ్యవస్థీకరిస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి, ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలను ప్రారంభించింది. ఇప్పుడున్న కమిషన్ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయడానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభు త్వం సుముఖంగా లేదు. ప్రస్తుత కమిషన్ మీద నిరుద్యోగులకు పూర్తిగా నమ్మకం పోయింది. దాంతో టీఎసపీఎస్సీని ప్రక్షాళించిన తర్వాతే ఉద్యోగాల నియామకాల ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే, ప్రస్తుతం ఉన్న ఛైర్మన్, సభ్యుల్ని తొలగించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. కమిషన్ రాజ్యాంగబద్ధ సంస్థ. సుప్రీంకోర్టు సలహా మేరకు రాష్ట్రపతి స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయం అది. అందునా, అసమర్థత కారణంగా వారిని తొలగించడానికి లేదు. దాంతో మధ్యేమార్గంగా వారితోనే స్వచ్ఛందంగా రాజీనామా చేయించే

మిగతా 2లో

# సీఎం రేవంత్‌రెడ్డితో ఆర్టీసీ ఎండి సజ్జనార్ భేటీ



**యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ శుక్రవారం భేటీ అయ్యారు. రేపటి నుంచి

మిగతా 7లో

# తేలని 11 మంది మంత్రుల శాఖలు


- మంత్రివర్గ విస్తరణపై రాని స్పష్టత
- ఢిల్లీలో రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పెద్దలతో చర్చలు

**యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు గురువారం ప్రమాణ స్వీకారం చేసిన 11 మంది మంత్రుల శాఖలు ఇంకా తేలలేదు. ఎవరికి ఏ శాఖ కేటాయిస్తారన్న అంశంపైనా ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ప్రమాణస్వీకారం చేసిన మంత్రులెవరూ బాధ్యతలు స్వీకరించలేదు. శుక్రవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి తన లోక్‌సభ సభ్యత్వా నికి రాజీనామాను సమర్పిం చారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ఖర్గే, కేసీ తదితరులను ఆయన కలిశారు. వారితో మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చించారు. శాఖల కేటాయింపుపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై ప్రభుత్వవర్గాలు స్పందించాయి. మంత్రులకు శాఖలు కేటాయించలేదని ప్రకటించాయి. మంత్రివర్గంలోకి మరో ఆరుగురు కొత్త మంత్రులకు అవకాశముండగా, దీనిపైనా కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించినట్టు తెలిసింది. శనివారం అసెంబ్లీ కొలువుదీరనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయాన్నే ఢిల్లీ నుంచి నేరుగా

మిగతా 2లో

# ఓట్లను ఇష్టానుసారం తొలగిస్తున్నారు

## చంద్రబాబునాయుడు



**యదార్థవాది, విజయవాడ, 8 డిసెంబర్:** రాష్ట్రంలో ఓట్ల అవకతవకలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెదేపా నేత చంద్రబాబు నాయుడు లేఖ రాసారు. రాష్ట్రంలో అధికారపార్టీ ఓట్ల అవకతవకలకు పాల్పడుతోంది. ఎలక్టోరల్ మాన్యువల్ 2023 ప్రకారం ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు జరగడం లేదు. మా న్యువల్ ప్రకారం జనాభాపరమైన సారూ ప్య ఎంపికలు, ఫోటోగ్రాఫిక్ సారూప్య ఎంపికలు పరిశీలించి డబుల్ ఎంట్రీ లను తొలగించాలి. కానీ, ఓటర్ల జాబితా లో అనేక నియోజకవర్గాలలో ఇప్పటికీ డబుల్ ఎంట్రీలు గుర్తించబడుతూనే

మిగతా 6లో





**యదార్థవాది, కొత్తగూడెం టౌన్ - 8 డిసెంబర్ :** పదేళ్ల సుదీర్ఘ తర్వాత తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలనను తొలగించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు అన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో ఉమ్మడి జిల్లాకు సముచిత న్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో తన అభిమాన నేతలు మల్లు పెట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు మంత్రి పదవులు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తమ జిల్లా మంత్రులతో పాటు క్యాబినెట్ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు లను కలిసి పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు సైనికుడిలా పని చేసిన నాగ సీతారాములను మంత్రులు అభినందించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కోసం, ఎమ్మెల్యే అభ్యర్థులు విజయం కోసం పాటుపడిన నాయకులు, కార్యకర్తలను తప్పకుండా సముచిత స్థానం లభిస్తుందని మంత్రులు ఈ సందర్భంగా వెల్లడించడం గమనార్హం.

## రూ.కోటికిపైగా విలువైన గంజాయి పట్టివేత

### ఒడిశా నుంచి హరియాణాకు తీసుకెళ్తున్న ముఠా

**యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్:** ఒడిశా నుంచి హరియాణాకు గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టు రట్టు చేశారు రాచకొండ పోలీసులు.. విశ్వసనీయ సమాచారంతో మేడిపల్లిలో కాపు కాసి పట్టుకున్నారు. రూ.కోటి 28 వేల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్‌లో కమిషనర్ డీఎస్ చౌహాన్ కేసు వివరాలను వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని ఉదంపూర్ జిల్లా రన్సూ గ్రామానికి చెందిన మనోహర్(55) కొన్నాళ్లుగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నాడు.

హరియాణాలోని సోనిపేటలోని అక్బర్‌పుర్ బరోటాకు చెందిన తన బంధువు ప్రవీణ్‌కుమార్(40)ను ఇటీవల కలిశాడు. గంజాయి స్మగ్లింగ్‌తో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని మనోహర్ అతడికి చెప్పగా ఇద్దరు కలిసి పనిచేయడం మొదలుపెట్టారు. ఈక్రమంలోనే ఒడిశాలోని కమేల ప్రాంతానికి వచ్చిన వారు ఓ సరఫరాదారుడిని నుంచి 510 కిలోల ఎండు గంజాయిని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించారు. వాహనంలో ఏర్పాటు చేసిన రహస్య క్యాబిన్‌లో గంజాయిని లోడ్ చేసుకుని హరియాణాలోని హిస్సార్‌కు బయలుదేరారు. ఈ ముఠా సమాచారం అందుకున్న మేడిపల్లి ఎస్‌ఓటీ పోలీసులు.. మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో అక్కడి పోలీసులతో కలిసి తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని తనిఖీ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

తెలిసి బాధపడ్డానన్న ఆయన....కేసీఆర్ సంపూర్ణంగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నో సవాళ్లను అధిగమించిన కేసీఆర్, ఈ అనారోగ్య పరిస్థితులనూ మనోధైర్యంతో అధిగమిస్తారనే నమ్మకం తనకు ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. పూర్తి ఆరోగ్యంతో మళ్లీ ప్రజలకు, సమాజానికి తన సేవలు కొనసాగిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై యశోద ఆస్పత్రి వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు. కేసీఆర్ ఎడమ కాలి తుంటి ఎముక మార్పిడి చేయాలని వెల్లడించారు. బాత్‌రూమ్‌లో జారిపడటంతో కేసీఆర్ ఎడమ కాలి తుంటి ఎముక విరిగిందన్న వైద్యులు, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. ఎడమ కాలి తుంటి ఎముక మార్పిడి చేయాలని, కేసీఆర్ కోలుకునేందుకు 6 నుంచి 8 వారాలు పడుతుందన్నారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయన ఉన్నారని హెల్త్ బులెటిన్‌లో తెలిపారు. గులాబీ దళపతి కేసీఆర్ ఆరోగ్యంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేసీఆర్ ఆరోగ్యంపై సమాచారాన్ని తనకు తెలియజేయాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీకి ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాలతో సోమాజిగూడలోని యశోద



ఆస్పత్రికి రిజ్వీ వెళ్లారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడిన రిజ్వీ...ఆ తర్వాత సీఎం రేవంత్ కు పరిస్థితిని వివరించారు. కేసీఆర్ ఆరోగ్యంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. కేసీఆర్‌కు గాయమైన విషయం తెలియగానే చాలా బాధపడ్డట్లు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఆయన త్వరగా కోలుకోవాలని, మంచి ఆరోగ్యంతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ట్వీట్ చేశారు. చాలా బాధపడ్డానన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికేసీఆర్ ఆరోగ్యంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డిస్పందించారు. కేసీఆర్‌కు గాయమైన విషయం తెలియగానే చాలా బాధపడ్డట్లు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. ఆయన త్వరగా కోలుకోవాలని, మంచి ఆరోగ్యంతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. వీరితో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కేసీఆర్ కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పొంగులేటి..తొడకొట్టి మరీ సాధించారు

**యదార్థవాది, ఖమ్మం, 8 డిసెంబర్ :** పదేళ్ల రాజకీయ నేపథ్యం ఆయన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించింది. 2013లో రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి 2023లో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టడం విశేషం.ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణ పురం గ్రామంలో 1965 అక్టోబర్ 28వ తేదీన జన్మించిన పొంగులేటి అనతి కాలంలోనే జిల్లా రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగారు. అంతేకాదు.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సవాల్ విసిరి నిరంతరం వార్తల్లో వ్యక్తిగా మారారు. టీఆర్ఎస్ పార్టీని వీడిన తర్వాత ఖమ్మం జిల్లాలో పది నియోజకవర్గాల గెలుపు బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ఏ ఒక్క టీఆర్ఎస్ అభ్యర్థిని అసెంబ్లీ గేటు తాకనివ్వనని శపథం చేసి నెగ్గారు కూడా..బడా కాంట్రాక్టర్ గా వివిధ రాష్ట్రాల్లో పెద్ద పెద్ద పనులు నిర్వహించే పొంగులేటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013లో వైఎస్ఆర్ సీపీ పార్టీలో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2014లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థిగా ఖమ్మం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. ఆ తర్వాత రాజకీయ సమీకరణాల నేపథ్యంలో టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి)లో చేరారు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమలరాజుకు మద్దతుగా నిలిచారు. ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఎంపీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఆయనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం దక్కలేదు. దీంతో ఐదేళ్లపాటు ఎంతో సహనంగా టీఆర్ఎస్ లోనే కొనసాగారు. 2023లో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అనంతరం 2023 జూలై 2న రాహుల్ గాంధీ సమక్షంలో ఖమ్మంలో జరిగిన 'తెలంగాణ జన గర్జన' బహిరంగ సభలో కాంగ్రెస్‌లో చేరారు.పొంగులేటి కాంగ్రెస్ లో చేరినప్పటి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ నే టార్గెట్ గా ఎంచుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై బాణాలు ఎక్కుపెట్టారు. దీంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాలపై పట్టు సాధించి ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు విజయం సాధించేలా ప్రణాళికలు రచించారు. జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం పార్టీలో చేరడంతో వీరిద్దరికీ జోడీ కుదిరింది. ఈ ఫలితంగా తాజా ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాల్లో 9 స్థానాల్లో కాంగెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో అప్రయత్న పూర్వకంగానే రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో పొంగులేటికి చోటు లభించింది.

## టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ఎలా?

(మొదటి పేజీ తరువాయి భాగం)

విధంగా సంప్రదింపులు జరపాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా ప్రక్షాళన చేసిన తర్వాతే కమిషన్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన హామీని గుర్తు చేయడం ద్వారా వారి రాజీనామాకు ఒప్పించే ఆలోచనలో ఉన్నారు.

### మరో మూడున్నరేళ్ల పదవీకాలం

టీఎసపీఎస్సీ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జనార్దన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. సభ్యులుగా బండి లింగారెడ్డి, కోట్ల అరుణ కుమారి, సుమిత్ర ఆనంద్, కారెం రవీందర్‌రెడ్డి, ఆర్.సత్యనారాయణలు కొనసాగుతున్నారు. 2021 మే నెలలో టీఆర్ఎస్ ప్రభుత్వం వీరిని నియమించింది. వీరి పదవీకాలం మరో మూడున్నరేళ్లు ఉంది. వీరి నియామకం సమయంలోనే పలు విమర్శలు వచ్చాయి. నియమితులైన వారిలో రాజకీయ నాయకులు, ఉద్యోగాల నుంచి రిటైర్ అయిన వారు ఉండడంతో పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ఎత్తున వివిధ శాఖల్లో 80 వేల పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించినపుడు ఓ 25 వేల పోస్టుల భర్తీని టీఎసపీఎస్సీకి అప్పగించింది. ఇందులో భాగంగానే గ్రూపు- 1,2,3,4 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేశారు. మరికొన్ని ఇతర పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లను కూడా విడుదల చేశారు. గ్రూపు-1 పోస్టుల భర్తీలో భాగంగా మొదటిసారి నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షను పేపర్ లీక్ కావడంతో రద్దు చేశారు. పేపర్ లీకేజీ అంశం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో వంద మందికి పైగా అరెస్ట్ అయ్యారు. ఈ లీకేజి వ్యవహారం ఒక్క గ్రూపు-1 పరీక్షకే పరిమితం కాకుండా ఇతర పోస్టుల్లోనూ జరిగింది. ఫలితంగా మరిన్ని పోస్టుల పరీక్షలను రద్దు చేయాల్సి వచ్చింది. రద్దయిన గ్రూపు-1 పోస్టుల ప్రిలిమనరీ పరీక్షను రెండోసారి నిర్వహించారు. అయితే, ఈ పరీక్షను కూడా హైకోర్టు రద్దు చేసింది. దీనిపై ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇలా గ్రూపు-1 పోస్టుల భర్తీ విషయం సందిగ్ధంగా మారింది. అలాగే, గ్రూపు-2 పోస్టులకు నిర్వహించాల్సిన పరీక్షలు కూడా గతంలో రద్దు అయ్యాయి. వాటిని తిరిగి జనవరిలో నిర్వహిస్తామని ఇంతకు ముందు కమిషన్ ప్రకటించింది. మారిన పరిస్థితుల్లో ఈ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయా? లేదా అనే విషయంలో ఇంతవరకు స్పష్టత లేదు. గ్రూపు-4 పోస్టుల భర్తీకి సంబంధించి పరీక్షలను నిర్వహించారు. ఫలితాలను మాత్రం ఇంకా ప్రకటించలేదు. గ్రూపు-3 పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షల తేదీలను ఇంకా ప్రకటించలేదు. ఇలా గ్రూపు పోస్టులే కాకుండా ఇతర పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయింది.

## ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్



**యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్:** తెలంగాణ అసెంబ్లీ తొలి సమావేశాలకు ప్రొటెం స్పీకర్‌గా ఎవరు వ్యవహరిస్తారనేది చర్చకు ఎండ్ కార్డు పడింది. ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. డిసెంబరు 9న కొత్త సభ కొలువుదీరి.. ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులతో మొదటగా ప్రమాణ స్వీకారం చేయించి స్పీకర్‌ను ఎన్నుకునేంత వరకు ప్రొటెం స్పీకర్ బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించమని కాంగ్రెస్ కోరడంతో.. అక్బరుద్దీన్ అంగీకరించారు. ప్రొటెం స్పీకర్ ముందుగా సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగుతుందిశాసనసభ స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ ఎంపిక చేసింది. కాంగ్రెస్‌కు 64 సభ్యుల బలం ఉండగా, మిత్రపక్షమైన సీపీఐకి ఒక స్థానం ఉంది. మెజారిటీ స్పష్టంగా ఉన్నందున స్పీకర్ ఎంపిక లాంఛనప్రాయం కానుంది. అధిష్ఠానం అన్ని కోణాల్లో ఆలోచించి దళిత వర్గానికి చెందిన ప్రసాద్‌ను స్పీకర్ పదవికి ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. మూడు రోజుల పాటు సమావేశాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. సీఎంగా రేవంత్‌రెడ్డి 11 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. నిన్న గురువారం) తొలి కేబినెట్ సమావేశం కూడా నిర్వహించారు. ఆరు గ్యారెంటీలపై చర్చించారు. అలాగే రేపు (శనివారం) తెలంగాణ అసెంబ్లీ సమావేశం నిర్వహించాలని కూడా నిర్ణయించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు... శాసనసభలో ప్రమాణస్వీకారం చేయించేందుకు ఈ సెషన్ నిర్వహించబోతున్నారు. ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిం చేందుకు ప్రొటెం స్పీకర్‌ను గవర్నర్ తమిళిసై నియమించనున్నారు.

ఇవాళ ఈ ప్రక్రియ జరగనుంది. ప్రొటెం స్పీకర్ గర్నవర్ సమక్షంలో రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రొటెం స్పీకర్ శాసనసభలో అధ్యక్ష స్థానంలో ఉండి.. 118 మంది ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయిస్తారు. ప్రొటెం స్పీకర్‌గా ఎవరిని నియమిస్తారు అన్నది కూడా ఆసక్తిగా మారింది. శాసనసభలో సీనియర్లుగా ఉన్న ఎమ్మెల్యేలను ప్రొటెమ్ స్పీకర్‌గా ఎంపిక చేయడం ఎప్పటి నుంచో వస్తున్న ఆనవాయితీ. ఆ ప్రకారం చూస్తే సభలో ప్రస్తుతం సభలో అందరి కన్నా సీనియర్ మాజీ సీఎం కేసీఆర్. ఆయన తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక... మాజీ మంత్రి హరీష్‌రావు, పోచారం శ్రీనివాసరెడ్డి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక అక్బరుద్దీన్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, దానం నాగేందర్, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు ఆరుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచారు. వీరిలో ఎవరైనా ప్రొటెమ్ స్పీకర్‌గా వ్యవహరించడానికి అంగీకరిస్తే ప్రాసెస్ జరుగుతుంది. ఒకవేళ అంగీకరించకపోతే... ప్రత్యామ్నాయంగా ఇతరులను ఎంపిక చేసి ఆ ప్రక్రియను పూర్తి చేయిస్తారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ప్రొటెం స్పీకర్‌గా ఉండేందుకు సహజంగానే ఇష్టపడరు. కనుక... కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సీనియర్ సభ్యుల్లోనే ఒకరిని ప్రొటెం స్పీకర్‌గా ఎన్నుకునే అవకాశం ఉందని సమాచారం. ప్రొటెమ్ స్పీకర్‌గా ముందుకొచ్చే ఎమ్మెల్యే ముందుగా రాజ్‌భవన్‌లో గవర్నర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాతనే సభలో కొత్త ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రేపు అసెంబ్లీ సెషన్ పెట్టాలని నిర్ణయించడంతో... ఇవాళే ప్రొటెం స్పీకర్ నియామకం జరగాల్సి ఉంది.స్పీకర్‌గా ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఉండే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం తర్వాత అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ జారీ చేస్తారు.

ఈనెల 10వ తేదీ (ఆదివారం) లేదా ఈనెల 11వ తేదీ (సోమవారం) స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను కాంగ్రెస్ హైకమాండ్ ఇప్పటికే ప్రకటించింది. దీంతో ఆయన ఒక్కరే ఈ పదవికి నామినేషన్ దాఖలు చేసే అవకాశం కనిపిస్తోంది. దీంతో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత... కాసేపు సభను నడిపిస్తారు. శనివారం) నిర్వహించబోతున్న శాసనసభ... కేవలం ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారాల వరకే పరిమితమవుతుందని సంబంధింత వర్గాల ఉంచి సమాచారం అందుతుంది. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తదితర కీలకమైన అంశాలను చర్చించేందుకు మరోసారి సెషన్ ఉండొచ్చని సమాచారం వస్తోంది. అయితే... ఈ అసెంబ్లీ సెషన్‌ని ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి.

ముక్కి మూలుగుతున్న ఇందిరమ్మ పార్టీకి తన వంతుగా ఎంతమేర జవసత్వాలు సమకూరుస్తారో..చూడాలి!

### ఇప్పుడు అసలు కథలోకి వద్దాం..

తెలంగాణ..ఆంధ్ర మధ్య సంబంధాలు ఇకపై ఎలా ఉండబోతున్నాయన్నది ఇప్పుడు మన కథాంశం. పదేళ్ల క్రిందటి వరకు ఒకటే పేరు.. ఒకటే గొడుగు.. కలిసి అడుగు.. తెలుగువాడంటే పిడుగు..! సరే..తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష ..సుదీర్ఘ స్వప్నం నిజమై..ఇటు ఆంధ్ర ప్రజలు కలిసే ఉందామని ఎంతగా మొత్తుకున్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చీలిపోయి నవ తెలంగాణ.. నవ్యాంధ్ర అవతరించాయి.

### అది ఇప్పుడు చరిత్రే..!

రెండుగా విడివడిన తర్వాత కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణలో టీఆరెఎస్ అధికారంలోకి వచ్చి ఆ పార్టీ అధినేత.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారురు.ఉమ్మడి రాష్ట్రాన్ని తమ అభీష్టానికి వ్యతిరేకంగా విడగొట్టిన కాంగ్రెస్ పార్టీపై అక్కసుతో ఆంధ్ర ప్రజలు దశాబ్దాల పాటు భుజాన ఎత్తుకుని మోసిన కాంగ్రెస్ పార్టీని నామ రూపాల్లేకుండా తిప్పికొట్టి ఆ పార్టీ కంటే కొంత నయం కదాని తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారు. అలా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ నాయకుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మిగిలిపోతే నవ తెలంగాణకు కేసీఆర్.. నవ్యాంధ్రకు నారా చంద్రబాబు నాయుడు మొదటి ముఖ్యమంత్రులుగా పాలన సాగించారు.ఇద్దరూ ఒక తానులోని ముక్కలే. తాజాగా తెలంగాణలో మార్పు చోటు చేసుకుంది. అక్కడ పదేళ్ల పాటు రాజ్యం చేసిన టీఆరెఎస్ మొన్నటి ఎన్నికల్లో పరాజయం పాలుకాగా తెలంగాణ ఆవిర్భావానికి బాటలు వేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది.మొన్నటి వరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడి హోదాలో తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ కాంగ్రెస్ పాతకొత్తల కలయికలా కనిపిస్తున్నా ప్రధానంగా పాతనీటితోనే నిండిపోయి ఉంది.ముఠా రాజకీయాలకు..వెన్నుపోటు వ్యవహారాలకు.. కుమ్ములాటలకు.. ఫిరాయింపులకు పెట్టింది పేరు కాంగ్రెస్. ఎంతటి వ్యక్తినైనా తికమకపెట్టి నాకెందుకురా ఈ పదవి అనుకునే స్థాయికి తీసుకురావడంలో ఘనాపాటీలైన నాయ కులకు హస్తం పార్టీలో కొదవ లేదు. ఆ ఛాయలు తెలంగాణలో ఇప్పటికే ద్యోతకమవుతున్నాయి. మరి అలాంటి బ్యాచీతో పరిపా లనా అనుభవం లేని రేవంత్ రెడ్డి ఎలా నెట్టుకొస్తారో చూడాలి.

### ఇక్కడ మరో కీలక అంశం..

అది ఆంధ్రా...తెలంగాణ సంబంధాలు..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండుగా విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలకు తొలి ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహించిన కేసీఆర్..చంద్రబాబు నాయుడు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి.నేతల మధ్య విబేధాలు రాష్ట్రాల నడుమ సంబంధాలపై కూడా ప్రభావం చూపాయి.ఉమ్మడి రాజధానిగా హైదరాబాదును పదేళ్ల వరకు వినియోగించుకునే అవకాశం ఉన్నా కేసీఆర్ పంచన ఉండడం ఇష్టం లేకనే చంద్రబాబు తొందరగా నిర్ణయాలు తీసుకుని ఆంధ్రప్రదేశ్ పాలనను అమరావతికి తెచ్చేసారు. అలాగే హైకోర్టును కూడా. మొన్న 2019 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో జగన్మోహన రెడ్డి నేతృత్వంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక జగన్..కేసీఆర్ చెలిమి ఒక అయోమయ వ్యవహారంగానే మిగిలింది తప్ప ఉభయ రాష్ట్రాలకు ఆ ఇద్దరి స్నేహం కారణంగా ఒరిగిందేమీ లేదు. ఇప్పుడు కథ మారింది. తెలంగాణలో పాత సీసాలో కొత్త సారా..అక్కడ అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్.. ఎన్నో ఢక్కీ మొక్కీలు చూసిన చారిత్రక పార్టీ..ముఖ్యమంత్రి మాత్రం తెలుగుదేశం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి..ఆయనకి పాలన అనుభవం లేదు. సరే..ఆ విషయాన్ని పక్కన బెట్టి రేవంత్ హయాంలో తెలంగాణ..ఆంధ్ర సంబంధాలు ఎలా ఉండబో తాయన్న అంశాన్ని చర్చిస్తే రేపు 2024 ఎన్నికల్లో ఆంధ్రలో ఎవరు అధికారంలోకి వస్తారన్నది కీలకం.జగన్ వస్తారు అనుకుంటే ఆయనకి..రేవంత్ రెడ్డికి మధ్య స్నేహం.. సత్సంబంధాలు ఉన్న దాఖలాలు పెద్దగా లేవు. అలాగే వైరం కూడా లేనట్టే. ఈ నేపథ్యంలో మళ్లీ జగన్ గెలిస్తే ఆంధ్ర..తెలంగాణ సంబంధాలు ఎలా ఉంటాయో చెప్పడం కష్టమే. అప్పుడు ఆ అంశం సోనియా వైఖరి మీద కూడా ఆధారపడి ఉంటుంది. ఇప్పటికైతే సోనియా గాంధీకి జగన్ పట్ల అంత సానుకూల దృక్పథం ఉన్న దాఖలా లేదు.చూడాలి మరి. చంద్రబాబు అధికారంలోకి వస్తే..రేవంత్ రెడ్డి తెలుగుదేశం నుంచి బయటకి వచ్చి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నా గాని ఆయనకి మాతృ సంస్థ పట్ల వ్యతిరేకత లేదు.అలాగే చంద్రబాబు అంటే ఇప్పటికీ గౌరవం ఉంది.ఆ కోణంలో చూస్తే ఎపి తదుపరి సీఎంగా చంద్రబాబు వస్తే రెండు రాష్ట్రాల మధ్య ఇచ్చిపుచ్చుకోడాలు బాగానే ఉంటాయని భావించవచ్చు. కానీ ఇక్కడ ఇంకొన్ని చిక్కు ముళ్ళు ఉన్నాయి. చంద్రబాబు గనక రేపటి ఎన్నికల్లో బిజెపితో కలిస్తే ఇక రేవంత్ ఆయనతో సత్సంబంధాలు ఏర్పరచుకోడానికి కాంగ్రెస్ అధిష్టానం సుతరామూ ఒప్పుకోదు. బిజెపితో కలిసి కాకుండా పోటీ చేసి తెలుగుదేశం గెలిస్తే అప్పుడు రేవంత్..బాబు చెలిమి ఉభయ రాష్ట్రాలకు ఉపయోగపడే అవకాశం ఉంటుంది.ఇదంతా తేలడానికి రేపు ఏపి ఎన్నికలు కీలకం.ఆ ఎన్నికల్లో పొత్తులు..గెలుపును అనుసరించి ఈ అంశాలు ఉంటాయి. ఇంకొన్నాళ్ల పాటు జగన్ అధికారంలో ఉంటారు అనుకున్నా అప్పటికి రేవంత్ ఇంకా పాలనలో నిలదొక్కుకోవడం వరకే సరిపోతుంది.అసలు కథ 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల తర్వాతే మొదలవుతుంది.

-ఎలిశెట్టి సురేష్ కుమార్

## తేలని 11 మంది మంత్రుల శాఖలు

(మొదటి పేజీ తరువాయి భాగం)

హైదరాబాద్‌కు రానున్నారు. ఆ తర్వాతే మంత్రులకు శాఖల కేటాయింపు, మంత్రివర్గ విస్తరణపై స్పష్టత వస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

### లోక్‌సభ సభ్యత్వానికి రేవంత్ రాజీనామా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన లోక్‌సభ సభ్యత్వానికి శుక్రవారం రాజీనామా చేశారు. ఢిల్లీలో లోకసభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి తన రాజీనామా లేఖను సమర్పించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మలాజిగిరి లోక్‌సభా స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రేవంత్‌రెడ్డి ఎంపీగా గెలిచారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేయడంతో తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. శనివారం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. స్పీకర్‌ను కలిసిన వారిలో రేవంత్‌తోపాటు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల మాజీ ఇన్‌చార్జి మాణిక్కం ఠాకూర్ కూడా ఉన్నారు.



యదార్థవాది, కొలిమిగుండ్ల, డిసెంబర్ 8: కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలో 200 మంది అయ్యప్ప స్వామి భక్తులకు జిల్లా వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు, పేరం సత్యనారాయణరెడ్డి, బిక్ష ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ శుక్రవారం నాడు పాల్గొన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, భక్తులు కలిసి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి సంయుక్తంగా కలిసి అయ్యప్ప స్వామి భక్తులకు బిక్షను వడ్డించారు. అయ్యప్ప స్వాములు, బిక్షదాత సుఖీభవ, అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మొబ్బు శివరామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జయ నాయక్, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ప్రొటెక్షన్ వాచర్పై ఎలుగుబంటి దాడి

యదార్థవాది, శ్రీశైలం, డిసెంబర్ 8: శ్రీశైలం సమీపంలోని ఇష్టకామేశ్వరి మార్గంలో ప్రొటెక్షన్ వాచర్ వెంకటేష్పై ఎలుగుబంటి దాడి చేసింది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఇష్టకామేశ్వరి వద్ద విధులను పూర్తి చేసుకొని సున్నిపెంటకు వెళ్తున్న క్రమంలో వెంకటేష్పై ఒక్కసారిగా ఎలుగుబంటి దాడి చేసి అడవిలోకి వెళ్లిపోయింది. కొద్దిసేపటికి తేరుకున్న బాధితుడు వెంకటేష్ మోటార్ సైకిల్ సహాయంతో రోడ్డు మార్గంలో ఉన్న ప్రొటెక్షన్ సెంటర్ వద్దకు చేరుకున్నారు. తీవ్ర గాయలతో ఉన్న వెంకటేష్ను అటవీశాఖ అధికారులు వైద్యులు హుటాహుటిన సుండిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే వెంకటేష్కు మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

## నడిరోడ్డు మీద బ్రాందీ షాపు

### తాగుబోతుల హల్ చల్ తో స్థానికులకు ఇబ్బందులు

యదార్థవాది, సికింద్రాబాద్, డిసెంబర్ 8: బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి కంటోన్మెంట్, సెంటర్ పాయింట్ వద్ద రోడ్డుపై ఒక కంటినర్ లో వైన్ షాపు నడుపుతున్నరు, సాయంత్రం కాగానే మందుబాబులు నడిరోడ్డుపై హల్ చల్ చేస్తున్నారు. స్థానికులు బోయిన్ పల్లి పోలీసులకు, ఎక్సైజ్ సిబ్బందికి ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన ఫలితం లేకుండా పోతుంది. వైన్స్ కు ఆనుకొని అతి పెద్దదైన నాలా కూడా ప్రమాదకరంగా ఉందని తాగుబోతులు అందులో పడి చనిపోతే బాధ్యులు ఎవరని అంటున్నారు, ఆప్కార్ అధికారులు స్పందించి వైన్స్ యాజమాన్యాన్ని విచారించగా అనుమతులు లేకుండా ఈ వైన్స్ నడిపిస్తున్నారని వారికి షోకాస్ నోటీసులు అందజేసిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు అంటున్నారు ఉన్నత అధికారుల అండతో ఈ వైన్స్ నడిపిస్తున్నారని, వెంటనే పై అధికారులు చొరవ చూపించి ఇక్కడి నుంచి ఈ వైన్స్ తొలగించాలని స్థానికులు కోరుకుంటున్నారు

## భారీ ఎత్తున మాదకద్రవ్యాలు స్వాధీనం



యదార్థవాది, సంగారెడ్డి, డిసెంబర్ 8: గుట్టుచప్పుడు కాకుండా మత్తుమందు, మాదకద్రవ్యాలను తయారు చేస్తూ విక్రయిస్తున్న ముఠాను ఎస్ ఓటీ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 3కోట్ల రూపాయల విలువైన 14కేజీల ల్ప్రాజోలం ను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్ కొడకంచి శివారు ప్రాంతంలో డ్రగ్స్ తయారు చేస్తున్న ప్రాంతాన్ని ఎస్ ఓ టి పోలీసులు. గుర్తించారు గత 6నెలలుగా గుట్టు చప్పుడు కాకుండా ఆల్ఫా జోలం, హేరైన్, కోకైన్, పలు రకాల డ్రగ్స్ ను తయారు చేస్తున్నట్లుగా పోలీసులకు విశ్వసనీయ సమాచారం. దీంతో ఎస్ ఓ టి పోలీసులు అక్రమంగా డ్రగ్స్ తయారుచేస్తున్న ప్రాంతంపై నిఘా పెట్టారు. అదునుచూసుకున్న పోలీసులు డ్రగ్ తయారీ కేంద్రంపై చాకచక్యంగా వ్యవహరించి 14 కిలోల ఆల్ప్రా జోలం ను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఓ బిఆర్ఎస్ జిల్లా నేత కనుసన్నల్లో ఈ డ్రగ్స్ వ్యాపారం జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్ తయారి కేంద్రం వద్ద ఐదుగురు నిందుతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## శ్రీవారి సేవలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి..

యదార్థవాది, తిరుమల, డిసెంబర్ 8: తిరుమల శ్రీవారిని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు.. ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

తెలిపారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ నేటి మధ్యాహ్నం రెండు గంటల తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం తాను ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన " మహిళలకు ఆర్టీసీ బస్సు నందు ఉచిత ప్రయాణం సౌకర్యము " అనే గ్యారెంటీని నేటి నుండి ప్రారంభించబడుతుందన్నారు. ఈ పథకంలో పల్లె వెలుగు మరియు ఎక్స్ ప్రెస్ బస్సులలో తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల వరకు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇందుకోసం మీరు బస్సు కండక్టర్ కు గాను మీ యొక్క ఆధార్ కార్డు కానీ, మరే ఇతర గుర్తింపు కార్డు కానీ చూయించి చిన్న పాపల నుండి వృద్ధుల వరకు ఫ్రీగా ప్రయాణించే సౌకర్యము ఆర్టీసీ ద్వారా ప్రభుత్వము కల్పిస్తుందన్నారు . కావున మీరు బస్సులో ప్రయాణించేటప్పుడు ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూ పాటించి బస్సులో ప్రయాణిస్తూ కండక్టర్, డ్రైవర్ లకు సహకరిస్తూ, మీరు మీ యొక్క గమ్యస్థానాలకు క్షేమంగా, సౌకర్యవంతంగా ప్రయాణించగలరు. అంతర్రాష్ట్ర ప్రయాణికులు అనగా మిర్యాలగూడ నుండి దాచేపల్లి వెళ్లేవారు మన స్టేట్ బోర్డర్ అయిన వాడపల్లి వరకు ఉచితంగా ప్రయాణించి, అక్కడి నుండి



దాచేపల్లి కి టికెట్ తీసుకోవాలన్నారు . ఇట్టి బృహత్కార్యము మహిళా మణులకై నేడు మిర్యాలగూడ డిపో ఆవరణలోఎండి సజ్జనార్ ఆదేశానుసారం డిపో బస్ స్టాండ్ ప్రాంగణంలో యొక్క సిబ్బంది సమక్షంలో బస్సును ప్రారంభించుటకు ఏర్పాటు చేశామని .ఇట్టి సదవకాశాన్ని మహిళా మణులు మీ ప్రయాణ సౌకర్యం, ఇటు మా సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ప్రజా భవన్‌కు పోటెత్తిన ప్రజలు

### స్వయంగా వినతులు స్వీకరించిన సింఎ రేవంత్ రెడ్డి

యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్ : జ్యోతిరావు పూలే అంబేద్కర్ ప్రజా భవన్లో ప్రజా దర్బార్ ప్రారంభమైంది. దీంతో భారీ సంఖ్యలో ప్రజలు సీఎం క్యాంప్ ఆఫీస్కు తరలివచ్చారు. అధికారులు వారి పేర్లు నమోదుచేసుకుని ప్రజా భవన్లోకి అనుమతించారు. ప్రజలను నుంచి సీఎం రేవంత్ రెడ్డి నేరుగా అర్జీలను స్వీకరించారు. వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క ఉన్నారు.

ముఖ్యమంత్రి అత్యవసర సమావేశం నిమిత్తం సెక్రటేరియట్ బయలుదేరారు. అనంతరం ప్రజా దర్బార్ కు వివిధ సమస్యల పరిష్కారానికై వచ్చిన ప్రతిఒక్కరి నుండి మంత్రి సీతక్క విజ్ఞాపనలు స్వీకరించారు. ప్రజాదర్బార్ నిర్వహణకు ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవిగుప్తా, జలండలి ఎం.డి. దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ముషార్రాఫ్ తదితర అధికారులు ప్రజాదర్బార్ నిర్వహణను సమన్వయం చేశారు.

గ్రీవెన్స్ రిజిస్ట్రేషన్ లకు 15 డేస్కులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ప్రతి విజ్ఞాపన పత్రాన్ని ఆన్ లైన్ ఎంట్రీ చేసి, ప్రతి విజ్ఞాపన కు ప్రత్యేక గ్రీవెన్స్ నెంబర్ ఇచ్చి, ప్రింటెడ్



ఎకనాలెడ్జిమెంట్ ఇచ్చారు. పిటిషన్ దారులకు ఎస్ఎంఎకస్ ద్వారా కూడా ఎకనాలెడ్జిమెంట్ పంపేవిధంగా ఏర్పాటు చేశారు. ప్రజాదర్బార్ లోపల ప్రజలు కూర్చోవడానికి 320 సీట్లను ఏర్పాటు చేశారు. బయట కూడా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎండ నుంచి రక్షణకై క్యూలైన్ల పైన నీడను కల్పించారు. ద్వారాల వద్ద నిలుచున్న వారికి , ప్రజాదర్బార్ లోకి వచ్చిన ప్రజలకు తాగునీటి వసతి, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించారు. హైదరాబాద్ నగరం నుండే కాకుండా వివిధ జిల్లాల నుంచి విజ్ఞాపనలతో వచ్చిన ప్రజలతో ప్రజాదర్బార్ కిక్కిరిసింది.

# దళిత బంధు కమిషన్ల పాపం

- కాంగ్రెస్ రావడంతో గ్రామాల్లో పండగ వాతావరణం..
- మరోవైపు బిఆర్ఎస్ నేతల్లో విషాదఛాయలు

యదార్థవాది, భద్రాద్రి కొత్తగూడెం, 8 డిసెంబర్ : అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఊహించని విధంగా అధికారం చేపట్టింది. తమ అధినాయకుడు కెసిఆర్ ఈ దఫా కూడా హ్యాట్రిక్ కొట్టి ముఖ్యమంత్రిగా అధికారం చేపడతారని పార్టీ శ్రేణులు అతివిశ్వాసం ఎన్నికల సందర్భంగా కనిపించింది. ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ నేతలు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చుపెట్టి నానా హంగామాలు చేశారు. ఆ పార్టీ ప్రచార అట్టహాసాలు, ప్రచార దృశ్యాలు చూస్తే నిజంగానే మరోసారి బి ఆర్ఎస్ అధికారంలో వస్తుందా అని విశ్లేషకులకు సైతం అనిపించింది. కానీ ఊహించని పరిణామం ఎదురైంది. ఈ శరాఘతంతో అధినాయకులైన తండ్రి కొడుకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కెటీఆర్ లు ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. వారి పరిస్థితి గమనిస్తున్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర నిరుత్సాహం, నిరాశ కనిపిస్తుంది. రెండు నెలలుగా ఎన్నికల నేపథ్యంలో ఎక్కడ చూసిన గ్రామాలు , పట్టణాలనకుండా బిఆర్ఎస్ క్యాడర్ హడావుడి సామాన్యంగా కనిపించలేదు. వీళ్ళ హంగామా చూసిన ఎవరికైనా నిజంగానే ఏదో జరగబోతుందని, మళ్ళీ బిఆర్ఎస్ అధికారం చేపట్టబోతుందని భ్రమలు సర్వత్ర కనిపించాయి. కానీ విధి రాతలు ఎవరు తప్పించుకోలేరు అనే సామెత ఉంది. నిశ్శబ్దంగా ఉన్న తెలంగాణ ప్రజలు తమ అంతర్గత చైతన్యాన్ని చూపించారు. స్పష్టమైన ఫలితం అందరి కళ్ళ ముందు ఉంది. నిర్బంధ సంకెళ్లు తెంచుకొని కాంగ్రెస్ అధికారం చేపట్టిందనే భావన విద్యావంతులు, యువకుల్లో ముఖ్యంగా కనిపిస్తుంది. గ్రామాలు, పట్టణాల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఇంకా షాక్ నుంచి తేరుకు లేదని పరిస్థితులు గమనిస్తుంటే అర్థమవుతున్నాయి. " ఉరిమిన పిడుగు మీద పడినట్లు' ప్రతి ఒక్కరి ముఖాల్లో స్పష్టంగా ఏదో ఆందోళన కనిపిస్తుంది. దీనికి భిన్నంగా గ్రామాల్లో సామాన్య ప్రజల ముఖాల్లో ఏదో తమ "ఆశల పల్లకి ఊరేగినట్లు ' ఆనందం సర్వత్ర వ్యక్తం అవుతుంది. తొమ్మిదిన్నరేళ్ల పీడ విరగడయినట్లు భావం స్పష్టంగా అధిక శాతం ప్రజల్లో కనిపిస్తుంది. ముఖ్యంగా మహిళల్లో పండగ వాతావరణం దర్శనమిస్తుంది. నిరుద్యోగ యువతరంలో కూడా ఎక్కడో ఆశలు చిగురిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. మరి కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకుంటుందా లేదా అనే క్రతువుపై ప్రజల్లో ఈ ఆనందాలకు ముగింపు... లేదా కొనసాగింపు ఉండే అవకాశం ఉంటుంది.

### నొక్కేసిన కమిషన్ల టెన్షన్..

ఈ దఫా కూడా రాష్ట్రంలో తమ ప్రభుత్వమే అధిష్టిస్తుందని పూర్తి విశ్వాసంతో బి ఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు ముందస్తుగా తప్పిదాలకు పాల్పడ్డారు. ముఖ్యంగా ఈ ఆర్థిక తప్పిదాలు వారిని ఇప్పుడు వేధిస్తున్నాయి. రెండవ దఫా దళిత బంధు పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 11 వందల పైబడి యూనిట్లు మంజూరు చేస్తున్నామని కెసిఆర్ అధికారికంగా ప్రకటించారు. ప్రకటన చేసి దాదాపు ఏడాదికాలం కావస్తున్న యూనిట్లు మంజూరు చేయడంలో తాత్సరం చేశారు. ఒక్కో ఎమ్మెల్యే పరిధిలో ఇంత పెద్ద మొత్తంలో యూనిట్లు రావడం ఖాయమని భావించారు. ఎమ్మెల్యేలు మిత్రమా తమ ప్రధాన అనుచరులకు వారసత్వపు ఆస్థిలా తలా కొంత యూనిట్లు నాయకులు కార్యకర్తలకు ఇతోధికంగా కేటాయించారు. దీంతో యూనిట్ల ఆశ చూపి దళితుల నుంచి బిఆర్ఎస్ లీడర్లు కమిషన్లు దండుకున్నారు. ఒక్కొక్కరి నుంచి దళితపథకం ఇస్తామని చెప్పి లక్ష నుంచి మూడు లక్షల వరకు కమిషన్ల రూపంలో దండుకున్నారు. లీడర్ల మెడకు ఆ కమిషన్లు ఇప్పుడు ఉరితాడై వేలాడుతున్నాయి. ప్రభుత్వ మారడంతో కమిషన్లు ఇచ్చుకున్న బాధితులు టీఆర్ఎస్ లీడర్ల ఇళ్ల చుట్టూ తిరుగుతూ తమ యూనిట్ల సంగతి ఏమైందని అడుగుతున్నారు. లేదా తమ ముట్ట చెప్పిన కమిషన్లు తిరిగి ఇవ్వాలని అక్కడక్కడ గొడవకు దిగుతున్నట్లు సమాచారం. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఈ పథకం ఇప్పిస్తామని భరోసా ఇచ్చి లిస్టులు అధికారుల వద్ద పంపించి తద్వారా జిల్లా వ్యాప్తంగా 5 నియోజక వర్గాల్లో సుమారు రూ. 20 కోట్ల వరకు కమిషన్ల రూపంలో దండుకున్నారని సమాచారం. ఇపుడు అందుకే కమిషన్లు తీసుకున్న నాయకులు ఎక్కడ బయటికి కనిపించడం లేదని తెలుస్తుంది. చంద్రుగొండ మండలంలో ముగ్గురు నాయకులపై బాధితులు ఒత్తిడి చేయడంతో ఇటీవల నాయకులు కొంత మందికి చెప్పినట్టు తెలుస్తుంది. అలాగే జిల్లాలో చాలాచోట్ల తమ పరువు పోతుందేమోనని కొందరు గుత్తుచప్పుడు కాకుండా తీసుకున్న కమిషన్లు తిరిగిస్తున్నట్టు తెలుస్తుంది.

కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటికీ "మీకే దళిత బంధు' ఇప్పిస్తామని బిఆర్ఎస్ నాయకులు కొందరు ఇప్పటికీ బుకాయిస్తున్నట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా గృహలక్ష్మి పథకం విషయంలోనూ అనేక గ్రామాల్లో రెండవ క్యాడర్ నాయకులు పథకం గ్యారెంటీ అంటూ అనేకమంది దగ్గర రూ 20 వేల నుంచి 30 వేల వరకు తీసుకున్నారని తెలుస్తుంది. ఇప్పుడు వారి పరిస్థితి కూడా ఆగమ్య గోచరంగా ఉంది. మళ్లీ ప్రభుత్వం తమదేనని విర్రవీగి చాలా మంది జిల్లాలోని అనేక గ్రామాల్లో, పట్టణాల్లో సామాన్యుల నుండి ఇష్టారాజ్యంగా కమిషన్లు దండుకొని పాపం మూటగట్టుకున్నారు. త్వరలోనే ఈ పాపలు శాపాలై కమిషన్ల రాయుళ్లను వెంటాడనున్నాయని పరిణామాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# వికారాబాద్ జిల్లాకు రెండు కీలక పదవులు

- ముఖ్యమంత్రిగా రేవంత్, స్పీకర్‌గా ప్రసాద్‌కుమార్
- ఈ రెండు పదవులు ఒకే జిల్లాకు దక్కడం ఇదే తొలిసారి

యదార్థవాది, వికారాబాద్, డిసెంబర్ 8: వికారాబాద్ జిల్లాకు రెండు కీలక పదవులు దక్కాయి. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు నియోజకవర్గాల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలకు అత్యున్నత పదవులు దక్కాయి.

ఒకరు ముఖ్యమంత్రి అయితే.. మరొకరు సభాపతిగా బాధ్యతలు నిర్వహించబోతున్నారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా, వికారాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ శాసనసభ స్పీకర్‌గా శనివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఒకే విడతలో సీఎం స్పీకర్ పదవులు గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణలోనూ ఎప్పుడూ ఒకే జిల్లాకు దక్కకపోవడం విశేషం.



... ఇండియా సైనిక్ స్కూల్లో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక కోరారు. పిల్లల మంచి భవిష్యత్తు కోసం ఈ సదవకాశాన్ని ఇతరులు ఉపయోగించుకోవాలని ఆమె చెప్పారు. ఈ పాఠశాలల్లో జాతీయస్థాయిలో అత్యున్నతమైన విద్యా విధానం ఉంటుందన్నారు. పాఠశాలల్లో చదివిన బాల, బాలికలకు నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ నేవీ అకాడమీ లలో చేరే విధంగా శిక్షణ ఇస్తారని వివరించారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ లలో ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ సిలబస్ లొ 6వ తరగతి, 9వ తరగతిలో చేరే విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ను వచ్చే జనవరి 21 నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్లోని సైనిక స్కూల్ విజయనగరంలొ గల సైనిక్ స్కూల్లో 6 వ తరగతిలో చేరబోయే విద్యార్థులకు రాబోయే మార్చి నెల నాటికి 10-12 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలన్నారు. ఖాళీలను అనుసరించి సీట్లు కేటాయిస్తారని ఆమె తెలిపారు. 9వ తరగతిలో చేరే బాల బాలికలు, ఈ ఏడాది మార్చి నెల 31 నాటికి 13-15 ఏళ్ళు కలిగి, 8 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ఫీజు జనరల్ విద్యార్థులు రూ. 650 , ఎస్సీ /ఎస్టీ విద్యార్థులు రూ. 500 ఆన్లైన్ ద్వారా చెల్లించాలని చెప్పారు. దరఖాస్తులు, ఫీజు ఆన్లైన్ ద్వారా చేసుకునేందుకు చివరి తేదీ 16-12-2023 అని తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన సమాచారం కొసం https://exams.nta.ac.in/AISSEE వెబ్సైట్ ను పరిశీలించాలని కలెక్టర్ వెల్లడించారు.

## కన్న కొడుకే కాల యముడు

### బండరాయితో తలపై మోది తండ్రి హత్య

యదార్థవాది, పెద్దపల్లి -8, డిసెంబర్ : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పూసాల గ్రామంలో తీగల నరసయ్య అనే వృద్ధుని కుమారుడు తీగల రాజేశం బండరాయితో తలపై మోదడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పూసాలలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం ఆరబెట్టుటకు వచ్చిన నరసయ్యను కుమారుడు రాజేశం హత్య చేశాడు. మృతుడు నరసయ్య స్వగ్రామం జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామం. పూసాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా మృతుడి కోడలు అంజలి మాట్లాడుతూ... వరి ధాన్యాన్ని ఆరబెట్టడం నరసయ్య ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు రావడంతో కుమారుడు రాజేశంతో స్వల్ప వాగ్వాదం జరిగిందని, ఆవేశంలో తీగల రాజేశం రాయితో తలపై మోదడంతో నరసయ్య అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు.

## రేవంత్ రెడ్డిని అభినందించిన జీవన్ రెడ్డి



యదార్థవాది, జగిత్యాల, 8 డిసెంబర్ : నూతనంగా తెలంగాణా ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన అనుముల రేవంత్ రెడ్డిని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అభినందించారు. శుక్రవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన జీవన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ఎమ్మెల్సీ తోపాటు బాలక్రిష్ణ రెడ్డి ఉన్నారు.

## తెలంగాణ తల్లి సోనియా గాంధీ

### - కాంగ్రెస్ మైనార్టీ నాయకులు పాషా



యదార్థవాది, దోర్నకల్ డిసెంబర్ 8: తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ తె లంగాణ తల్లి అని కాంగ్రెస్ పట్టణ మైనార్టీ నాయకులు పాషా కొనియాడారు. కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని అందించిన సోనియమ్మ జన్మదినం కాంగ్రెస్ శ్రేణులకు ఓ పండుగ అని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన పాలకుల నుంచి ప్రజలు విముక్తి కోరుకున్నారని అన్నారు. నూతన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



యదార్థవాది, పెద్దపల్లి, 8 డిసెంబర్ : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారంతో పాటు , పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణారావు భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి, బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ ఖిత గడ్డ సంపత్, ఈర్ల స్వరూప, టి సుభాష్ రావు, కొమరిశెట్టి శ్రీకాంత్, సర్వర్ పాషా, కొలిపాక శోభ, సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, బొడ్డుపల్లి తిరుపతి, నదీమ్, గులాం కాజా పాషా, కీర్తి రాజయ్య, గజ్జల కనకయ్య, భీమజ్ సురేందర్, బొంకురి నర్సయ్య, గుడికందుల శ్రీనివాస్, గంగుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ గాయం పట్ల ప్రధాని మోడీ విచారం

యదార్థవాది, న్యూఢిల్లీ, 8 డిసెంబర్ : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి గాయం అయ్యిందని తెలిసి చాలా బాధపడ్డాను.. ఆయన త్వరగా కోలుకోవాలని, మంచి ఆరోగ్యంతో ఉండాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

## ఏబివిపి జిల్లా ప్రముఖ్ గా సందు యాదగిరి ఎన్నిక



యదార్థవాది, నాగర్ కర్నూల్, 8 డిసెంబర్ : ఢిల్లీలో ఈ నెల 7న ప్రారంభమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ మహాసభలలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఏర్పడిందని అందులో భాగంగానే నాగర్ కర్నూల్ జిల్లాకు సందు యాదగిరిని జిల్లా ప్రముఖ్ గా ఎంపిక చేసినట్లు విభాగ్ ప్రముఖ్ కర్నె రాంచందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందు యాదగిరి 1995 నుండి విద్యార్థి పరిషత్ లో కార్యకర్తగా పని చేస్తున్నార ని గతంలో పాలెం డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ గా, హాస్టల్స్ ఇంచార్జీ గా, నాగర్ కర్నూల్ బాగ్ ప్రముఖ్ గా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా విస్తారక్ గా,వనపర్తి జిల్లా వ్యవస్థా ప్రముఖ్ గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేస్తూ విద్యారంగా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రముఖ్ గా ఎన్నికైన సందు యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రముఖ్ గా నియమించి నందు కు రాష్ట్ర నాయకత్వానికి, విభాగ్ ప్రముఖ్ కర్నె రాంచందర్ కు మరియు జిల్లా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.నిరంతరం విద్యార్థులకు తోడుగా నిలుస్తూ జిల్లాలో ఏబివిపి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## శనివారం నుంచి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమా వేశాలు ప్రారంభం

యదార్థవాది, హైదరాబాద్, 8 డిసెంబర్ : శనివారం నుంచి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. నూతన శాసనసభను రేపు సమావేశ పరచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశం కంటే ముందే ప్రోటెం స్పీకర్ ను నియమించాల్సి ఉంటుంది.ఎన్నికైన సభ్యుల్లో సీనియర్ ఒకరిని ప్రోటెం స్పీకర్ గా గవర్నర్ నియమిస్తారు. ప్రోటెం స్పీకర్ చే రాజ్ భవన్ లో గవర్నర్ ప్రమాణస్వీ కారం చేయిస్తారు. మిగిలిన ఎమ్మెల్యేల చేత ప్రోటెం స్పీకర్ శాసనసభలో ప్రమాణ స్వీకారం చేయి స్తారు. సభ్యుల ప్రమాణ స్వీకార అనంతరం సభాపతి ఎన్నిక చేపడ తారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎన్ను కున్న విషయం తెలిసిందే.

## ఓట్లను ఇష్టానుసారం తొలగిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి భాగం)

ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలో బాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు గుర్తించిన మరణాల సమాచారం, రాష్ట్ర డేటా బేస్లోని బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రార్ సమాచారం మేరకు ఈఆర్ఓలు మరణించిన వారి ఓట్లు తొలగించాలి. కానీ, దురదృష్టవశాత్తు డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఇప్పటికీ మరణించిన వారి ఓట్లు దర్శనమిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్ - 1960 ప్రకారం ఓట్లను ఇంటి నంబర్ల ప్రకారం క్రమంగా ఉండేలా చూడాలి. కానీ నేటికి దీనికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అర్హత లేని వారికి సైతం ఫామ్ - 6 ద్వారా ఆన్లైన్ లో ఇష్టానుసారంగా ఓట్లు నమోదు చేస్తున్నారు. అధికార పార్టీకి అనుకూలంగా ఇష్టానుసారం ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారు. వీటిపై మా అభ్యంతరాలపై నేటికి దృష్టిపెట్టలేదు. డైరెక్ట్ గా గానీ, ఆన్లైన్లో గానీ బల్క్ ఫామ్-7 ధరఖాస్తులను స్వీకరించరాదు. ఓటుపై అభ్యంతరం లేవనెత్తి ఓట్లను తొలగించాలని కోరుతున్న వారు ఖచ్చితంగా ఆధారాలు చూపించాలి. కొన్ని నియోజకవర్గాలలో ఎటువంటి విచారణ చేయకుండా తెల్ల పేపర్పై పేర్లు రాసిస్తే ఓట్లను తొలగిస్తున్నారు. నేటికి ఈఆర్ఓలు ఓటర్లకు నోటీసులు జారీ చేస్తూ ఓటర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఓట్లు మార్పులు చేర్పులకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక రివిజన్ సమ్మరీ సంధర్బంగా చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు ప్రకటించి నెల గడుస్తున్నా పైన పేర్కొన అనేక అభ్యంతరాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

పలువురు మంత్రులతో గవర్నర్ తమిళిసై ప్రమాణం చేయించారు. ఇక ఇదిలా ఉంటే స్పీకర్ పదవి ఎవరికి దక్కుతుందనే దానిపై అందరిలోనూ ఆసక్తిని రేపింది. ఈ పదవిని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ను స్పీకర్ గా ఎంపిక చేసింది కాంగ్రెస్ అధినాయకత్వం. రేపోమాపో ఆయన స్పీకర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు.రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలి అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదన చారికి అవకాశం దక్కగా 2018లో పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. తెలంగాణలో కాంగ్రెస్ కు తొలిసారి అధికారం దక్కగా గడ్డం ప్రసాద్ కుమార్ కు దక్కినట్లు అయింది.గడ్డం ప్రసాద్ కుమార్ గతంలో మంత్రిగా కూడా పని చేశారు. ఇయన వికారాబాదు జిల్లా మర్పల్లి గ్రామంలో జన్మించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్.. రంగారెడ్డి జిల్లా మర్పల్లిలో



జన్మించారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న గడ్డం ప్రసాద్.. 2008 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వికారాబాద్ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్లో గడ్డం ప్రసాద్ మంత్రిగా పనిచేశారు. 2012లో సీఎంగా చేసిన కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్లోనూ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.ఆ తర్వాత వచ్చిన 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గడ్డం ప్రసాద్ కుమార్ వరుస ఓడిపోయారు. 2022లో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ

కాంగ్రెస్ అధిష్ఠానం గడ్డం ప్రసాద్ కుమార్ కు స్పీకర్ బాధ్యతలు అప్పగించింది. తాండూర్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1984లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి. సంజీవరావు పై గెలిచి తొలిసారి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. ఇక 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి ఎ.చంద్రశేఖర్ పై(టీఆర్ఎస్) 4,859 ఓట్ల మెజారిటీతో గెలిచి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు.గడ్డం ప్రసాద్ కుమార్ 2012లో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్ లో టెక్స్టైల్ శాఖ మంత్రిగా పని చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మెతకు ఆనంద్ పై పోటీ చేసి వికారాబాద్ స్థానం నుంచి గెలిచారు.

## ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అక్కంపేట రావడం శుభ సూచకం

- అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేస్తూ జీవో జారీ
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- ఇదే స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



యదార్థవాది, హనుమకొండ, 8 డిసెంబర్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్వస్థలమైన అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంతో శుక్రవారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు.

లిముందుగా అక్కంపేట గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటిస్తూ ఇచ్చిన జీవో కాపీని గ్రామస్తులకు అందజేశారు.

ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రచ్చబండ కార్యక్రమంలో అక్కంపేట గ్రామానికి వచ్చిన రేవంత్ రెడ్డి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతంగా ఉండడం చూసి మేము అధికారంలోకి రాగానే అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారని ఇటీవల పరకాలలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో తాను కూడా అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామం చేయాలని కోరడం జరిగినదని అన్నారు. రేవంత్ రెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రకటించగానే తాను అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామం చేయాలని సీఎం కి గుర్తు చేయడం జరిగిందని సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి జీవో జారీ చేయడం జరిగిందని అన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.

ఇది స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేస్తానని ప్రొఫెసర్ జయశంకర్ ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.

## విద్యార్థుల హాజరు, ప్రగతిపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

యదార్థవాది, పెద్దపల్లి, 8 డిసెంబర్: విద్యార్థుల హాజరు, ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలో ఎంపిక చేసిన ఐదు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఐదు ముఖ్యమైన అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, పేరెంట్స్ టీచర్ సమావేశం ఏర్పాటు చేసి చర్చించి సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు సంబంధించిన లెస్సన్ ప్లాన్, టి.ఎల్.ఎం. తయారు చేసుకుని లెర్నింగ్ అవుట్ కమ్స్ రాబట్టాలని, ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులచే చేయిస్తున్న కృత్యాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించాలని, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసే సమావేశంలో విద్యార్థుల ద్వారా ప్రదర్శనలు ఇచ్చే విధంగా చూడాలని, దీని ఫలితంగా పాఠశాలలో జరిగే బోధన, అభ్యాసాలపై నమ్మకం కలుగుతుందని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ ద్వారా వచ్చే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో ఉపయోగించాలని, అలాగే అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. నెల చివరన తొలి మెట్టు, ఉన్నతి లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పి.ఎం.షేక్, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన మళ్లీ వాయిదా

యదార్థవాది, విజయవాడ, 8 డిసెంబర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర కులగణన ప్రక్రియ మరోసారి వాయిదా వేసింది. ముందుగా నవంబర్ 27వ తేదీ నుంచి కులగణన ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు కూడా పూర్తి చేసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పూర్తిగా డిజిటల్ విధానంలో ప్రక్రియ చేపట్టేలా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక యాప్ ద్వారా డోర్ టు డోర్ సర్వే చేపట్టాలని ప్రభుత్వం గైడ్ లైన్స్ కూడా జారీ చేసింది. కులగణన ఎలా చేపట్టాలి? ఇంటింటికీ వెళ్ళినప్పుడు ఎలాంటి ప్రశ్నలు అడగాలి? వంటి అంశాలపై అధికారులు, సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు ఆధ్వర్యంలో కులగణన జరిగేలా అంతా సిద్ధం చేశారు. మరోవైపు కులసంఘాల, నిపుణులతో జిల్లా వారీగాను, ప్రాంతీయ సమావేశాలు కూడా నిర్వహించారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, కర్నూల్, తిరుపతిలో ప్రాంతీయ సమావేశాలు పూర్తయ్యాయి. మరోవైపు పైలెట్ ప్రాజెక్టుగా ఐదు సచివాలయాల పరిధిలో సర్వే కూడా విజయవంతంగా పూర్తి చేశారు. అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత ప్రభుత్వం కులగణన వాయిదా వేసింది. అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత చివరి నిమిషంలో కులగణన ప్రక్రియ డిసెంబర్ 9కి వాయిదా వేస్తున్నట్లు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ ప్రకటించారు. దీనికి కారణాలు కూడా చెప్పుకొచ్చారు. కుల సంఘాలు, నిపుణులతో ప్రాంతీయ, జిల్లాస్థాయి సమావేశాల్లో అనేక అభిప్రాయాలు తీసుకున్నామని, మరింత పక్కాగా చేపట్టేలా మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. ఈ సమావేశాల ద్వారా వచ్చే అభిప్రాయాల మేరకు సర్వే చేస్తామని చెప్పారు. ఈ నెల 9 నుంచి ప్రారంభం కావాల్సిన సర్వేను తాజాగా మరోసారి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త తేదీ మాత్రం ఎప్పుడనేది చెప్పలేదు.వాస్తవంగా నవంబర్ 27 వ తేదీ నుంచి కులగణన ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉంది. అది కాస్తా డిసెంబర్ 9 వ తేదీకి వాయిదా పడింది. తాజాగా మరోసారి సర్వే ను వాయిదా వేసింది సర్కార్. దేశంలో బీహార్ తర్వాత ఆంధ్రప్రదేశ్ మాత్రమే కులగణన చేయాలని నిర్ణయించింది. దీనికోసం ఆరుగురు అధికారుల కమిటీని నియమించింది..కమిటీ బీహార్ లో పర్యటించి అక్కడ కులగణన జరిగిన విధానంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. కమిటీ నివేదిక ఆధారంగా కేబినెట్ కూడా కులగణన చేపట్టేందుకు ఆమోద ముద్ర వేసింది. కేబినెట్ నిర్ణయం తర్వాత ప్రక్రియను వేగవంతం చేసింది. మిచౌంగ్ తుఫాన్ కారణంగా కులగణన వాయిదా వేశామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాల్ చెప్పారు. తుఫాన్ కారణంగా జరిగిన పంటనష్టం పై అధికార యంత్రానంగం నిమగ్నమై ఉందని, ఈ సమయంలో తుపాన్ నష్టం, రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి వేణుగోపాల్ అన్నారు. కేవలం తుఫాన్ కారణంగానే వాయిదా వేశాం తప్ప వేరే కారణాలు లేవన్నారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు కుదుటపడిన తర్వాత త్వరలో కులగణన తేదీని ప్రకటిస్తామన్నారు. సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి కావడంతో ఆలస్యంగా ప్రక్రియ ప్రారంభించినా వారం రోజుల్లోగా పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతుంది.



యదార్థవాది, హనుమకొండ, 8 డిసెంబర్: గురువారం వరంగల్ జిల్లా దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బండి చక్రపాణి, అంబటి రాజేందర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర నూతన సీ.ఎం.గా పదవి బాధ్యతలు చేపట్టిన రెవంత్ రెడ్డి కి, ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి క్యాబినెట్ లో మంత్రి పదవులు వచ్చిన వరంగల్ తూర్పు యం.ల్.ఎ. కొండా సురేఖ , ములుగు ఎం.ల్.ఎ. సీతక్కకు వరంగల్ జిల్లా దివ్యాంగుల తరూపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజెశారు. సీ.ఎం.గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటగా పి.జి.చదివిన నిరుపేద నిరుద్యోగ దివ్యాంగురాలైన రజినీ కీ తోలి ఉద్యోగం నియామక పత్రం ఇచ్చినందుకు, దివ్యాంగుల పెన్షన్ రూ:6000 కు పెంచుతున్నందుకు మా దివ్యాంగులందరి తరూపున ప్రత్యేక కృత్ఞతలు తేలియజెశారు.

అలాగే రానున్నా రోజులల్లో దివ్యాంగు లకు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలని , అన్ని ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగలను గుర్తించి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కొశదికారి గై సతీష్,సహాయ కార్యదర్శి బత్తిని రాజు,షబ్బీర్ ,రాగి వేణు గోపాల్,అశోక్,శ్రీధర్,వాణి,సునీత అనేక మంది దివ్యాం గులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగము చేసుకోవాలి

**డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి డి. రాజేష్ బాబు**

యదార్థవాది, నాగర్ కర్నూల్ , 8 డిసెంబర్: జాతీయ లోక్ అదాలత్ పథకాన్ని సద్వినియోగము చేసుకోవాలని చైర్మన్ / ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన న్యాయస్థానం కోర్టు హల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ నెల 30 న జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వివిద కేసులు ఉన్న వ్యక్తులు రాజీ మార్గంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

సమయం వృదాకాకుండ ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ న్యాయ చట్టంను అందరు గౌరవించాలన్నారు. నియమ, నిబంధనలు పాటించాలని వివరించారు. అధికారుల సమన్వయంతో ప్రజలకు సేవలందలని చెప్పారు. జిల్లాలో 6549 సివిల్ కేసులు ఉన్నాయని తెలిపారు. అదే విధంగా 7554 క్రిమినల్ కేసులు ఉన్నాయని చెప్పారు. 193 నాన్ బెయిల్ బుల్ కేసులు ఉన్నాయని వీరందరు వెంటనే పరిష్కారం చేసుకోవాలని 114 ఐపీఎస్, 27 ఎక్సైజ్ కేసులు 48 చెక్ బౌన్స్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. కేసులుంటే ఉద్యోగంకు ఆటంకంగా మారుతుందని జాతీయ లోక్ అదాలత్ కార్యాక్రమం ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పారు. జిల్లా, హైకోర్టు, సుప్రీం కోర్టుల వరకు వెళ్లడం సమయంతో పాటు డబ్బులు కూడా కోల్పోవలసి ఉంటుందని చెప్పారు. ఇదే కార్యక్రమంలో సెక్రెటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయమూర్తిని జి. సబితా మాట్లాడుతూ వివిద సందర్భాలలో కేసులు నమోదయిన వాళ్ళు వెంటనే రాజీపడి జాతీయ లోక్ అదాలత్ లో కేసులు లేకుండా చూడాలని వివరించారు. పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి. మౌనిక, ఎపీఆర్ఓ కొట్ల. తిరుపతయ్య అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీలు మోహన్ కుమార్, కృష్ణ కుమార్, పార్థ సారథి, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్,ఎస్, ఎస్ బాబు, పరమేష్,టి న్యూస్ జర్నలిస్టు శేఖారా చారి, 99 టివి ప్రదీప్, ప్రజా వాణీ టివి సైదులు, బి9 నాగరాజుజూనియర్ అసిస్టెంట్ కేశవరెడ్డి, 19 టివి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల ద్వారా రూ.2500 సాయం

**తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన సీఎం జగన్**

యదార్థవాది, తిరుపతి, 8 డిసెంబర్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తిరుపతి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటించి రైతులతో మాట్లాడారు. వాకాడు మండలంలోని స్వర్ణముఖి నదికట్ట తెగి నష్టపోయిన ప్రాంతాలను సీఎం జగన్ పరిశీలించారు. ఈ క్రమంలో నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారు.

కాగా, సీఎం జగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఈ నాలుగైదు రోజుల్లో భారీ వర్షం కురిసింది. మనకు వచ్చిన కష్టం.. మనకు వచ్చిన నష్టం వర్ణణాతీతమే. వరుసగా వర్షాలు పడటంతో రైతులు నష్టపోయారు. సాయం కోసం 92 రిలీఫ్ కేంద్రాలను పెట్టడం జరిగింది. 60 వేల మంది బాధితులకు 25 కేజీల రేషన్ బియ్యంతో పాటు నిత్యావసరాలను పంపిణీ చేయడం జరిగింది. ప్రతీ ఇంటికి రూ. 2,500 ఇచ్చాము. ఏ ఒక్కరికీ నష్టం జరగనివ్వమని అన్నారు.

ఏ రాష్ట్రంలో లేని విధంగా వాలంటీర్ వ్యవస్థ మన దగ్గరే ఉంది. ప్రతి ఇంటికి వాలంటీర్ వచ్చి రూ. 2,500 ఇస్తారు. పంట నష్టంపై కూడా ఏ ఒక్కరూ బాధపడనవసరం లేదు. స్వర్ణముఖిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతాం. వారంలో అందరికీ సాయం చేస్తాను. నష్టపోయిన ప్రతీ రైతును ఆందుకుంటాం. ఏ ఒక్కరికీ నష్టం జరగనివ్వం. నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తాం. రోడ్లను పునరుద్ధరించే కార్యక్రమాలు చేపడతాం. తుపాను బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం' అని అన్నారు.

# నాని ఈ స్పీడ్ ఏంటి? నేచురల్ స్టార్ నాని..



వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేస్తున్నారు. నేచురల్ స్టార్ నాని.. వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేస్తున్నారు. దసరా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నాని.. తాజా హాయ్ నాన్న సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. హిట్ టాక్ సంపాదించుకుంది. అయితే ఈ సినిమాకు విడుదల ముందే మరో మూవీ షూటింగ్ స్టార్ట్ చేశారు నాని. దర్శకుడు వివేక్ ఆత్రేయతో సరిపోలేదా శనివారం మూవీని చేస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తి అయిన తరువాత తమిళ దర్శకుడు సిబి చక్రవర్తితో సినిమా చేయనున్నారు. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయట.

ఈ సినిమాకు సంబంధించి 2024 ఫిబ్రవరిలో అధికారికంగా మేకర్స్ ప్రకటించనున్నారు. ఏప్రిల్ లేదా మే నుండి రెగ్యులర్ షూట్ ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందట. ఈ సినిమాలో హీరోయిన్ గా పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే కనిపించనుందట. అయితే ఈ సినిమాను కూడా నాని వేగంగా పూర్తి చేయలానుకుంటున్నారట. ఎందుకంటే దర్శకుడు శైలేష్ కొలను తో హిట్ 3 ది థర్డ్ కేస్ ప్రాజెక్ట్ చేయాలని నాని భావిస్తున్నారట. ఇప్పటికే ఈ సీక్వెల్ కు సంబంధించిన హింట్ ను హీరో అడవి శేష్ హిట్ 2 క్లైమాక్స్ లో ఇచ్చిన విషయం మనకు తెలిసిందే. తన లైనప్ లో ఇన్ని సినిమాలు పెట్టుకున్న నాని.. మరో సినిమాకు కూడా సిద్ధమవుతున్నారట. తనకు దసరా లాంటి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన శ్రీకాంత్ ఓదెలతో మరో మూవీ చేయడానికి రెడీ అవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ లైనప్ చూస్తుంటే.. నాని వచ్చే ఏడాదంతా బిజీబిజీగా గడపనున్నారు. వరుస షూటింగ్ లలో పాల్గొనున్నారు. ఒకవైపు క్లాస్ ప్రేక్షకులను తన వైపు తిప్పుకుంటూనే మరొక వైపు మాస్ సినిమాలను చేయాలన్న నాని ఆలోచనాలు ఎంత వరకు సక్సస్ అవుతాయో చూడాలి మరి.

# దిశా కాదు బార్బీ బొమ్మ




తాజాగా ఓ ప్రయివేట్ ఈవెంట్ లో దిశా లుక్ కి 'వావ్' అంటూ స్టన్ అయ్యారు ఫ్యాన్స్. ఈ వేడుకలో పింక్ స్ట్రెచ్-నిట్ మినీ డ్రెస్‌లో దిశా పటానీ సంథింగ్ స్పెషల్ గా కనిపించింది. వేదిక ఏదైనా కానీ దిశా పటానీ ఎప్పుడూ షో స్టాపర్ గా నిలుస్తుంది. తాజాగా పింక్ మినీ డ్రెస్ లో దిశా పటానీ హొయలు అభిమానుల్లో గుబులు పుట్టించాయి. ముంబైలో ఒక ప్రయివేట్ ఈవెంట్‌లో దిశా పటానీ లుక్ ట్రెండ్ సెట్టర్ గా నిలిచింది. మరింత డీప్ గా వివరాల్లోకి వెళితే. వినోద పరిశ్రమలో బోల్డ్ బ్యూటీగా దిశా పటానీకి గుర్తింపు ఉంది. క్యాట్ వాక్ లతో నిరంతరం వేదికలపై హొయలు పోయే దిశా అభిమానులను ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని కూడా ఇవ్వదు. చీరలో అయినా .. ఏదైనా క్యాజువల్స్ లుక్ లేదా బికినీలో స్విమ్ సూట్ లో కనిపించినా.. దిశా తన అందమైన వేషధారణతో అభిమానుల హృదయాల్లో అగ్గి రాజేస్తుంది.

తాజాగా ఓ ప్రయివేట్ ఈవెంట్ లో దిశా లుక్ కి 'వావ్' అంటూ స్టన్ అయ్యారు ఫ్యాన్స్. ఈ వేడుకలో పింక్ స్ట్రెచ్-నిట్ మినీ డ్రెస్‌లో దిశా పటానీ సంథింగ్ స్పెషల్ గా కనిపించింది. పాపులర్ క్రియేటివ్ ఫెస్ట్ ఈవెంట్‌లో దిషా పటానీ కెమెరా కళ్లకు స్టైల్‌గా పోజులిచ్చింది. దిశా అందమైన గులాబీ రంగు దుస్తులు ముందు భాగంలో రెండు లవ్ ఈమోజీ అలంకారాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్ట్రెచ్-నిట్ మినీ డ్రెస్‌లో హ్యాండ్ కవర్-అప్ డిటైలింగ్ తో ఈ డ్రెస్ ప్రత్యేకంగా కనిపించింది.

ఈ అందమైన పింక్ మినీ డ్రెస్‌ని ధరించినప్పుడు దిశా పటానీ బార్బీలా కనిపించిందంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. దిశా మినిమల్ యాక్సెసరీస్‌ని ఎంచుకున్నప్పటికీ, ఆమె క్లాస్ పెయిర్ స్టోన్-స్టడెడ్ టై-అప్ హీల్స్ ఆ రూపానికి వన్నె తెచ్చాయి. దిశా పటానీ పింక్ మినీ డ్రెస్ ధర రూ. 70,000. దిశా దుస్తులు బ్రాండ్, మాక్ అండ్ మ్యాక్ నుండి ఎంపిక చేసుకున్నవి. ఈ డ్రెస్ 780 యూరోల ధర ట్యాగ్‌తో వస్తుంది. దేశీ కరెన్సీలో దీని విలువ దాదాపు రూ. 70,116.

నట వృత్తి పరంగా చూస్తే... దిశా మరోసారి తన మాజీ టైగర్ ష్రాఫ్ సరసన నటించనుంది. దర్శకనిర్మాత జగన్ శక్తి తదుపరి చిత్రం 'హీరో నంబర్ 1'లో ఒక కథానాయికగా నటిస్తోంది. మొదట్లో సారా అలీ ఖాన్‌ను ఈ పాత్రకు ఎంపిక చేశారు. కానీ సారా స్థానంలో దిశా వచ్చి చేరింది. హీరో నంబర్ 1లో ఇద్దరు హీరోయిన్లు నటించనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో హృతిక్ రోషన్ కజిన్ పష్మీనా రోషన్ టైగర్ ప్రేమికురాలిగా నటించనుంది. ఈ ప్రాజెక్ట్ డేవిడ్ ధావన్ దర్శకత్వం వహించిన హీరోనం.1 కి సీక్వెల్ కాదని తెలిసింది. 1997లో గోవింద-నటించిన చిత్రానికి రీమేక్ లేదా సీక్వెల్ కాదు. ఈ చిత్రాన్ని జాకీ భగ్నాని ప్రొడక్షన్ హౌస్ నిర్మిస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి నటించిన 'యోధా' విడుదలకు సిద్ధమవుతోంది. మరోవైపు మోహిత్ సూరితో కలిసి భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ లో దిశా పటానీ నటించనుందని తాజాగా వార్త అందింది. ఇటు టాలీవుడ్ లో పలు క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టుల్లోను దిశా నటిస్తోందని కథనాలొస్తున్న సంగతి తెలిసిందే. కానీ వాటి గురించి అధికారికంగా సమాచారం లేదు.

# అమ్మపై విమర్శలు నా హృదయాన్ని విచ్ఛిన్నం చేశాయి



చిన్న వయసులోనే హీరోయిన్ గా దేశ ముదురు సినిమాలో నటించి అందంతో పాటు అభినయంతో మెప్పించిన ముద్దుగుమ్మ హన్సిక మోత్వానీ. చిన్న వయసులోనే హీరోయిన్ గా దేశ ముదురు సినిమాలో నటించి అందంతో పాటు అభినయంతో మెప్పించిన ముద్దుగుమ్మ హన్సిక మోత్వానీ. ఈ అమ్మడు సుదీర్ఘ కాలంగా ఇండస్ట్రీ లో కొనసాగుతూ స్టార్ డమ్ దక్కించుకుంది.

ఈ మధ్య కాలంలో టాలీవుడ్ కంటే కోలీవుడ్ లో ఎక్కువగా సందడి చేస్తోంది.

కోలీవుడ్ లో లేడీ ఓరియంటెడ్ సినిమాలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా నిలిచిన ముద్దుగుమ్మ హన్సిక చేతిలో మంచి ఆఫర్లు ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకుని కొత్త జీవితంను మొదలు పెట్టింది. సాధారణంగా సౌత్ సినీ ఇండస్ట్రీలో పెళ్లి అయిన హీరోయిన్స్ కి ఆఫర్లు తగ్గుతాయి. కాని హన్సిక పెళ్లి అయిన తర్వాత కూడా బిజీగానే ఉంది.

ఇటీవలే తన భర్త తో కలిసి మొదటి వివాహ వార్షికోత్సవం జరుపుకున్న ముద్దు గుమ్మ హన్సిక ఒక ఇంటర్వ్యూలో గతంలో తనపై. మరియు తన తల్లిపై వచ్చిన విమర్శలపై స్పందించింది. స్కిన్ స్పెషలిస్ట్ అయిన హన్సిక తల్లి పై అప్పట్లో మీడియాలో అనేక ఆరోపణలు, విమర్శలు వచ్చేవి. ముఖ్యంగా హన్సిక చిన్న వయసులోనే పెద్దగా కనిపించేందుకు ఆమె తల్లి హార్మోన్ లకు సంబంధించిన ఇంజక్షన్ ఇచ్చిందనే ఆరోపణలు ఎదుర్కొంది. ఆ విషయమై హన్సిక గతంలో పలు సార్లు స్పందించింది. ఆ విమర్శలు నా హృదయాన్ని విచ్ఛిన్నం చేశాయని, అమ్మను విమర్శిస్తూ ఉంటే తట్టుకోలేక పోయేదాన్ని అంటూ హన్సిక పేర్కొంది. చిన్న వయసులో పెద్ద అమ్మాయిలుగా కనిపించేందుకు కొందరు హార్మోన్ ఇంజక్షన్ లు ఇవ్వడం జరుగుతుంది. హన్సిక కి కూడా అలాంటి ఇంజక్షన్స్ ను స్వయంగా తల్లి ఇచ్చింది అంటూ అప్పట్లో చాలా మంది కామెంట్స్ చేశారు. కానీ ఏ తల్లి కూడా తన కూతురుకు సినిమాల ఆఫర్ల కోసం అలాంటి పని చేయదు. సినిమా ఇండస్ట్రీలో ఉన్న వారిపై కొందరు ఇలాంటి విమర్శలు చేయడం సర్వసాధారణ విషయం.

# శ్రీలీల.. ఇలా అయితే ఎలా?



కానీ ఆ తర్వాత ఆమె కొన్ని రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్ సినిమాలు చేయడంతో కెరీర్ పై ప్రభావం చూపించింది. సినిమా ఇండస్ట్రీలో కొత్తగా వచ్చే హీరోయిన్స్ కు ప్రస్తుతం మంచి క్రేజ్ ఉంది అని చెప్పాలి. ఒక్క సక్సెస్ అందుకున్న కూడా స్టార్ హీరోలతో చాలా ఈజీగానే అవకాశాలు వస్తున్నాయి. అందంతోపాటు కాస్త టాలెంట్ కూడా తోడైతే ఊహించని రేంజ్ లో పారితోషకాలు అందుకుంటున్న వారు కూడా ఉన్నారు. అయితే సినిమాల సెలెక్షన్ విషయంలో తొందరపడితే ఇమేజ్ ఒక్కసారిగా డౌన్ అవుతోంది. ఆమధ్య ఉప్పెన సినిమాతో కృతి శెట్టి ఏ రేంజ్ లో ఎంట్రీ ఇచ్చిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

కానీ ఆ తర్వాత ఆమె కొన్ని రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్ సినిమాలు చేయడంతో కెరీర్ పై ప్రభావం చూపించింది. ఇక ఇప్పుడు శ్రీ లీల సెలెక్ట్ చేసుకుంటున్న సినిమాలు, వాటి ఫలితాలను బట్టి ఆమె పరిస్థితి కూడా అలానే మారిపోతుందేమో అనేలా కామెంట్స్ కూడా వినిపిస్తూ ఉన్నాయి. ఈ రోజు విడుదలైన నితిన్ ఎక్స్ ట్రా సినిమాలో కూడా ఆమె పాత్రకు పెద్దగా ప్రాధాన్యత లేదు. ఈ సినిమా ఫలితం ఎలా ఉంటుంది అనే విషయాన్ని పక్కన పెడితే అందులో శ్రీలీల కేవలం సాంగ్స్ కే పరిమితమైనట్లుగా కనిపిస్తోంది అని ఓ వర్గం వారు అభిప్రాయపడుతున్నారు.

శ్రీ లీల మంచి డాన్సర్ గా కూడా గుర్తింపును అందుకుంది. ఆమె అందంతోపాటు అదిరిపోయే స్టెప్పులు వేస్తే విజిల్స్ గట్టిగానే వినిపిస్తున్నాయి. ఇక ధమాకా సినిమాతో సక్సెస్ లో అయితే ఆమె పాత్ర ఎక్కువగానే ఉంది. ఆ సినిమా ఏకంగా 100 కోట్ల కలెక్షన్స్ అందుకోవడం కూడా ఆశ్చర్యాన్ని కలిగించింది. దీంతో వెంట వెంటనే అమ్మడికి ఆఫర్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఇక ఆ తరువాత మూడు నెలల గ్యాప్ లోనే మూడు సినిమాలతో చేదు అనుభవాలను మిగిల్చడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. రామ్ పోతినేని బోయపాటి కాంబినేషన్లో వచ్చిన స్కంద సినిమాలో ఆమె పాత్ర కు పెద్దగా ప్రాధాన్యత లేదు. అలాగే సినిమా ఫలితం కూడా తేడా కొట్టేసింది. ఇక తర్వాత బాలయ్య బాబుతో చేసిన భగవంత్ కేసరి సినిమాలో పరవాలేదు అనిపించినప్పటికీ ఆ తర్వాత వచ్చిన ఆదికేశవ మాత్రం మరింత దారుణంగా డిజాస్టర్ అయ్యింది. అందులో ఉమ్మడి పాత్రకు అసలు ఏ మాత్రం ఇంపార్టెన్స్ లేకపోవడం పెద్ద డ్యామేజ్. ఇక ఇప్పుడు ఎక్స్ ట్రా సినిమాలో కూడా ఆమె క్యారెక్టర్ ఏమి కొత్తగా లేదు. కేవలం గ్లామర్ డాన్సులకు పరిమితం అయ్యేలా శ్రీలల క్యారెక్టర్లు ఉంటున్నాయి అనేలా కూడా కామెంట్స్ వస్తున్నాయి. ఇక ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ఒకే ఒక్క పెద్ద సినిమా గుంటూరు కారం. త్రివిక్రమ్ మహేష్ కాంబినేషన్లో వస్తున్న ఈ సినిమా సక్సెస్ కావడమే కాకుండా అందులో ఆమె పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే మంచి గుర్తింపు దక్కుతుంది. లేదంటే మరో కృతిశెట్టి తరహా లోనే ఒక్కసారిగా డౌన్ అయ్యే అవకాశం ఉంది. మరి ఆ సినిమా అమ్మడికి ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.